నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
మంగళవారం 30, ఏప్రిల్ 2024 పేజీలు - 8

# బిజెపి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : బిజెపి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. మండలంలో సోమవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ పాలన పట్ల ప్రజలు విశ్వాసంతో ఉన్నారన్నారు. దేశరక్షణ, ఆర్థిక విషయాలలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రజల ఆశీర్వాదం పొందిందన్నారు. గతంలో ఎంపీగా భువనగిరి అభివృద్ధికి కృషి చేశానని, మరొకసారి అవకాశం ఇస్తే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు తీసుకెళుతున్నామన్నారు. గతంలో ఆపరేషన్‌కు లక్షలు ఖర్చయ్యేదని నేడు ఎయిమ్స్ ద్వారా పది రూపాలయతో ఆపరేషన్‌జరుగుతుందన్నారు. బొమ్మలరామారంకు ఎయిమ్స్ 2వ సెంటర్‌ను తీసుకురావడం వెనక తన కృషి ఎంతో ఉందన్నారు. మరొకసారి ఆశీర్వదించాలని మండల ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు చిమ్ముల రవీందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు కొలను చంద్రశేఖర్‌రెడ్డి, నాగినేని ఎంపీటీసి సభ్యులు ఫక్కీరు రాజేందర్‌రెడ్డి, తిరుమల కృష్ణ, ఓరుగంటి సతీష్ మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుందూరు రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి



మిర్యాలగూడ, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ పట్టణంలోని ఎస్వీ కన్వెన్షన్ నందు నిర్వహించిన ఇండియా కూటమిలో భాగంగా సిపిఎం బలపరుస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపుని కాంక్షిస్తూ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ వారు మాట్లాడుతూ సిపిఎం కమ్యూనిస్టు నాయకులు, కార్యకర్తలు ప్రతిఒక్కరూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి మన ప్రజా బంధువు కుందూరు జానారెడ్డి తనయులు అయినటువంటి కుందూరు రఘువీర్ రెడ్డిని నల్గొండ పార్లమెంట్ నుంచి అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేయాలని అన్నారు. ఇలాగే కలసి కట్టుగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా పనిచేస్తూ అందరం కలిసి మిర్యాలగూడ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# నల్గొండ లోక్‌సభ బరిలో 22మంది అభ్యర్థులు

- నల్గొండ లోకసభ స్థానం నుండి 9 మంది అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణ

- నల్గొండ లోకసభ ఎన్నికల బరిలో 22 మంది అభ్యర్థులు



నల్గొండ జిల్లా బ్యూరో

సోమవారం నామినేషన్ల ఉపసంహరణ అనంతరం నల్గొండ లోకసభ స్థానానికి 22 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారి చాంబర్లో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు మాణిక్ రావు సూర్యవంశీతో కలిసి ఏర్పాటుచేసిన మీడియా ప్రతినిధులతో ఆమె మాట్లాడుతూ నల్గొండ లోక సభ స్థానానికి మొత్తం 31 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు కాగా, ఉపసంహరణ గడువైన సోమవారం 9 మంది అభ్యర్థులు వారి నామినేషన్లను ఉపసంహరించుకున్నారని, దీంతో 22 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థులందరికీ ఎన్నికల నిబంధనల ప్రకారం గుర్తులు సైతం కేటాయించినట్లు తెలిపారు. నల్గొండ లోకసభ నియోజకవర్గం పరిధిలో మొత్తం 17 లక్షల 25,465 మంది ఓటర్లు ఉండగా, అందులో ఎనిమిది లక్షల 80,453 మంది మహిళా ఓటర్లు ,ఎనిమిది లక్షల44,843 మంది పురుష ఓటర్లు ఉన్నారని ,7739 మంది సర్వీస్ ఓటర్లు, 18 నుండి 19 సంవత్సరాల మధ్య వయసు ఉన్న, మొదటిసారి ఓటు హక్కు వచ్చినవారు 61143 మంది, 85 సంవత్సరాలు పైబడిన సీనియర్ సిటిజన్ ఓటర్లు 9592 మంది, దివ్యంగ ఓటర్లు 33,890 మంది మిగతా 2లో

# కారు గుర్తు పై ఓటు వేసి ఒక్క ఆవకాశం ఇవ్వండి

## బిఆర్‌యస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి

## మోసపు హామిల కాంగ్రేస్‌ను ఒడించండి

## మాజి మంత్రి ఎమ్మేల్యే జగదీశ్వర్ రెడ్డి





డిండి, మేజర్‌న్యూస్ ; తెలంగాణను సాదించిన రైతు బిడ్డ చంద్రశేఖర్ రావు రాష్ట్రంలో చేసిన అభివృద్దిని ప్రజలు గురుసుకుని, దానికి తోడు జర్గిన ఎన్నికల్లో కాంగ్రేస్ మోసం హామిలు చేసి గెలిచిందని వారికి తగిన బుద్ధి చేప్పాలని మాజి మంత్రి సూర్యాపేట ఎమ్మేల్యే జగద్వీశర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి తిట్ల పురాణం పోయి ఓట్ల పురానం మోదులు పెట్యారని హెద్దెవా చేశారు. వున్న వసతులు ఉపయోగంచడం రాక ఇచ్చిన హామిలు నేరవేర్చడం చేతకాక కల్ల బోల్లి కబుర్తు చేపుతున్నరని ప్రజలు జర్గబోయె పార్లమెంటు ఎన్నకల్లో తగిన బుద్ధి చేపుతారని అన్నారు. బిర్‌యస్ నల్గోండ పార్లమెంటు అభ్యర్ది కంచర్ల కృష్ణారెడ్డి మాట్లాడుతు రైతు బిడ్డగా నాకు రైతుల కష్టాలు తెల్సునని కేజియార్ అండగా వున్నారని అందుబాటులో వుంటు మీ సమస్యలపై పోరాడుతానని ఒక్క ఆవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. తనను గెలిపిస్తే దేవరకొండ ప్రాంతంలో గిరిజన యూనివర్‌సిటిని, ఉద్యోగ ఆవకాశాలను కల్పించుటకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఆనాడు కేసీయార్ ముఖ్యమంత్రిగా వుంటే మీ ప్రాజేక్టులకు నీళ్లు వచ్చాయని కాని నేడు రెవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగ ఆ వుంటే మీ కళ్లకు కనీనలు వస్తున్నయని గమణించాలని రైతులను వేడుకున్నారు. దేవరకొండ మాజి ఎమ్మేల్యే బిర్‌యస్ జిల్లా పార్టి అధ్యక్షులు రామావత్ రవింద్రకుమార్ మాట్లాడుతు, గతంలో ప్రజలు కాంగ్రేస్‌కు ఓటు వేసి తప్పుచేశామని తీరాఇగి ఆ తప్పచేయరాదని ప్రజలు ముక్త కంఠంతో అంటున్నారని, వారికి కల్గుతున్న సమస్యలు గమణిస్తున్నరని కాంగ్రేస్ ఎన్నాకల వేల ఇచ్చిన హమిలు ఇంకా నేరవేరలేదని ముఖ్యంగా రైతులకు రెండు లక్షల వ్యవసాయ రుణమాజి జర్గలేదని, కాని ఎన్నకలు రాగానే మిగతా 2లో

# లోక్‌సభ అభ్యర్థలందరూ సహకరించాలి

## జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు

## మనోజ్ కుమార్ మానిక్ రావు సూర్యవంశి

నల్గొండ జిల్లా బ్యూరో

నల్గొండ పార్లమెంటు ఎన్నికలను స్వేచ్ఛగా, శాంతియుతవతావరణంలో నిర్వహించేందుకు లోక సభ ఎన్నికలలో పోటీలో ఉన్న అభ్యర్థులందరూ సహకరించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు, సీనియర్ ఐఏఎస్ అధికారి మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశి కోరారు. సోమవారం నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో ఉన్న అభ్యర్థులతో ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారి చాంబర్లో సమావేశమయ్యారు. నల్గొండ జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి బాగా అమలు చేస్తున్నారని, లోకసభ ఎన్నికలలో పోటీల్లో ఉన్న అభ్యర్థులు సైతం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని, నియమ నిబంధనలను తు.చ తప్పక పాటిస్తూ ఎన్నికల సంఘానికి సహకరించాలని కోరారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఎవరైనా ఉల్లంఘించినట్లు తమ దృష్టికి తీసుకువస్తే తగు చర్య తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో లోక సభ ఎన్నికలు శాంతి యుతంగా, నిష్పక్షపాతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు ఎక్కువ మంది ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేసేలా సహకరించాలని కోరారు. జిల్లా కలెక్టర్, నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన మాట్లాడుతూ లోక సభ ఎన్నికలలో భాగంగా నల్గొండ పార్లమెంట్ స్థానానికి మొత్తం 31 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా, సోమవారం 9 మంది అభ్యర్థులు వారి నామినేషన్లను ఉపసంహరించుకున్నారని, 22 మంది పోటీలో ఉండగా, వారికి గుర్తులు సైతం కేటాయించినట్లు తెలిపారు. అభ్యర్థులు నామినేషన్ వేసిన రోజు నుండి వారి ఎన్నికల ఖర్చులను నమోదు చేయడం జరుగుతుందని, అభ్యర్థులు పూర్తిగా ఖర్చులకు సంబంధించిన అంశాలను అవగాహన కలిగి ఉండాలని కోరారు. అదేవిధంగా అభ్యర్థుల ఎన్నికల ఏజెంట్లను సైతం నియమించడం జరుగుతుందని వారందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం డిప్యూటీఆర్ఓ, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ఆర్.యస్.యస్ ఏబివిపి దౌర్జన్యం ఖండిస్తున్నాను

## పాలడుగు నాగార్జున



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : సెక్యూలర్ రైటర్స్ ఫోరం సముహ రాష్ట్ర సదస్సు కాకతీయ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్నారు. ఈ సదస్సులో ఈ అనేక అంశాలపై చర్చలు జరుగుతున్న సందర్భంలో హాల్ లోపలికి ఎబివిపికి చెందిన వారు వెళ్ళి బ్యానర్ చింపి, సభను అడ్డుకోని డా: పసునూరి రవీందర్, ప్రొఫసర్ కాత్యాయని, నరేష్ కుమార్ షూపీ, మెర్సి మార్గరెట్, భూపతి వెంకటేశ్వర్లు తదితరులు పై దాడి చేశారు. ఈ దాడిని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నల్లగొండ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. మిర్యాలగూడ ఎస్.వి.ఫంక్షన్ హాల్లో పత్రికా విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ దాడి చేయడమే కాదు అక్కడ ఉన్న మహిళలపై అనుచీతంగా వ్యవరించారు. తెలంగాణ రాష్ట్రంలో యూనివర్సిటీలో విద్యార్థి సంఘం పేరుతో ఆ ర్యస్‌యస్, ఎబివిపి ఆరాచాకాలు చేస్తోంది. రాష్ట్రంలో ప్రశాంతంగా యూనివర్సిటీలలో అకడమిక్ వాతావరణం, భావప్రకటనను హరించే చర్యలకు పాల్పడుతున్నారు. మొన్న సంగారెడ్డి, కరీంనగర్ జిల్లాలో ఎస్‌ఎఫ్ఐ నాయకులపై దాడి, నిన్న హెచ్.సి.యు.లో గంజాయి, మద్యం మత్తులో విద్యా ర్థులపై దాడి నేడు వరంగల్‌లో కవులు, రచయితలపై దాడి చేయడం హేయమైన చర్య బిజెపి, ఆరెస్సెస్ తోకైన ఎబివిపి రచయితలు, కవుల మీద భౌతిక దాడులు చేయడాన్ని ప్రజాస్వామిక వాదులు, మేధావులు ఖండించాలని కేవీపీయస్ కోరుతుంది.

# పట్టణ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సభ

## బీజేపీ నల్గొండ ఎంపి అభ్యర్థి సైదిరెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ నియోజకవర్గంలో మిర్యాలగూడ పట్టణంలో కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైతు సమ్మేళన సమావేశం లో నల్లగొండ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఇవాళ యువత మొత్తం నరేంద్ర మోడీ మళ్లీ ప్రధాని కావాలి అని అంటున్నారు. యువత మొత్తం కచ్చితంగా ఈసారి మోడీ ప్రధానమంత్రిని చేస్తామంటున్నారు. దయచేసి ఆలోచించండి. ఈ దేశం బాగుపడాలంటే ఈ అభివృద్ధి ఆగకుండా ఉండాలంటే మళ్లీ మోడీ ప్రధాని కావాలి అందుకని ఆలోచించండి రేపు ఈ దేశం భద్రంగా ఉండాలంటే మోడీ చేతులయితేనే భద్రంగా ఉంటది కాబట్టి మీరు మతాలు కులాలు పార్టీలు అన్నీ చూడకుండా మీరు వేసే ఓటు కమలం గుర్తు మీద ఓటు వేసి గెలిపించాలని కోరుతాఉన్న కాంగ్రెస్ గవర్నమెంట్ అధికారంలోకి వచ్చి 130 రోజులు కావస్తున్న ఇంతవరకు రైతుబంధు గాని, రెండు లక్షల రుణమాఫీ గాని, వృద్ధులకు రూ.2000 నుండి రూ.4000 వరకు పింఛను పింఛను పెంచు తామని ఇంతవరకు పెంచకుండా, రేషన్ కార్డులు ఇవ్వకుండా కల్లబొల్లి మాటలు చెప్పుకుంటా పబ్బం గడుపుతున్నారు. మోడీ సంవత్సరానికి 6000 చొప్పున 3 విడతలుగా రైతులకి బ్యాంక్ ఖాతాలోకి వేస్తోంది. యూరియా మీద గాని డీఏపీ గాని ఎకరానికి 18 వేల రూపాయలు సబ్సిడీ అందిస్తుంది మన నరేంద్ర మోడీ ప్రపంచం మొత్తం మన దేశం వైపు చూసే విధంగా పనిచేస్తామన్నాడు ఒక అవినీతి మచ్చ లేకుండా నరేంద్ర మోడీ కావాలా అసలు పేరే తెలియని రాహుల్ గాంధీ కావాలా ఎంతసేపు మనకోసం బతికే నరేంద్ర మోడీ కావాలా మన మీద బతికే కుటుంబ వారసత్వ నాయకులు కావాలా ఒకసారి ఆలోచించండి. నరేంద్ర మోడీ 24 ఏళ్ల నుండి ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా పనిచేసే నాయకుడు ఎవరంటే మన నరేంద్ర మోడీ కోసం మన దేశం కోసమే బ్రతుకుతున్నారు. నేను రాజకీయాల్లోకి వచ్చింది యువత ఉద్యోగాల కల్పన కోసం వచ్చిన కచ్చితంగా 50,000 ఉద్యోగాలు కల్పించే పని చేస్తాఉన్నాం. మీ అభ్యర్థి పార్లమెంట్లో ఉంటే ఈ పార్లమెంటుకి మనం ఏదైనా చేయగలుగుతాం మీ అందరికీ తెలుసు ఈసారి నరేంద్ర మోడీ 400 సీట్లుతో గెలవబోతున్నాడు కాంగ్రెస్‌కి 30 నుడి 35 సీట్లు వచ్చే పరిస్థితి లేదు వీళ్లకు ఇయ్యక అధికారం ఇస్తే దోపిడి మొదలుపెట్టారు ఇసుక ట్రాక్టర్లు, మట్టి ట్రాక్టర్లు, పేకాట క్లబ్బులు తప్ప జనాలకు చేసింది ఏం లేదు. కాబట్టి దయచేసి మీరు రేపు జరిగే ఎన్నికల్లో నరేంద్ర మోడీ మన కమలం గుర్తుకు ఓటేసి గెలిపించాలని మీ అందరిని కూడా పేరుపేరునా ప్రార్థిస్తున్నా.

# నల్గొండ లోకసభ బరిలో 22మంది అభ్యర్థులు

(మొదటిపేజీ తరువాయి)

నమోదయ్యారని ఆమె వెల్లడించారు. ఓటర్లలో ప్రత్యేకించి నూతనంగా ఓటు హక్కు నమోదు చేసుకున్న వారిని చేతన్యం చేసేందుకుగాను జిల్లా వ్యాప్తంగా 5 కే రన్లు, 2 కే రన్లతో పాటు, ఈవీఎం ల పై ఓటరు అవగాహన కై కటౌట్లు, హోర్డింగ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని, మొదటిసారి ఓటు హక్కు పొందిన వారందరూ స్వచ్ఛందంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి వారి ఓటును సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 85 సంవత్సరాలు పైబడిన వారికి, అలాగే దివ్యంగ ఓటర్లకు మే 3వ తేదీ నుండి హెూమ్ వోటింగ్ విధానాన్ని అమలు చేస్తున్నామని, ఇందుకు గాను ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడంతో పాటు, ఒక్కో బృందానికి సూక్ష్మ పరిశీలకులను ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులందరికీ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నామని, వీరందరూ నల్గొండ లోకసభ పరిధిలో ఏర్పాటు చేసే 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయాలని కోరారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలన్ని సంబంధిత అసెంబ్లీ నియోజక వర్గాలకు పంపించడం జరిగిందని, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో రాండమైజేషన్ తర్వాత పోలింగ్ కేంద్రాలకు పంపించనున్నట్లు తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థులందరూ కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఎన్నికల ప్రవర్తన నియమాలని తప్పకుండా పాటించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి సక్రమ అమలుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 5 కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలో ప్రచారం కోసం అభ్యర్థులు ఎంసి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, ఎవరైనా అనుమతి లేకుండా ప్రచారం నిర్వహించినట్లయితే ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కింద చర్య తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా ఎలాంటి అనుమతి లేకుండా ప్రభుత్వ స్థలాలు ఆస్తులపై ప్రచారం నిర్వహించకూడదని, ప్రైవేటు వ్యక్తుల ఇండ్లపై ప్రచారం చేసినప్పటికీ సంబంధిత యజమాని అనుమతి తీసుకోవాలని తెలియజేశారు. వాహనాలు, ఇతర అనుమతులకు కలెక్టర్ కార్యాలయంలో సువిధ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, 24 గంటలు పనిచేసే విధంగా ఇక్కడ అనుమతులు ఇవ్వడం జరుగుతుందని, ఆన్లైన్‌లోనే కాకుండా ఆఫ్ లైన్ ద్వారా సైతం అనుమతులు తీసుకోవచ్చని, పార్లమెంటు నియోజకవర్గం మొత్తానికి రిటర్నింగ్ అధికారి ద్వారా, సంబంధిత అసెంబ్లీ నియోజకవర్గం వరకైతే ఆయా ఏఆర్ఓల ద్వారా అనుమతులు తీసుకోవాలని చెప్పారు. ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులకై సమాచారానికై జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని 1950 హెల్ప్ లైన్ సైతం ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో స్వేచ్ఛగా శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని, ఈ నెల 25వ తేదీ నుండి ఓటర్ చీటీలను సైతం పంపిణీ చేయడం మొదలుపెట్టామని, వేసవిలో అత్యధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని పోలింగ్ కేంద్రాలలో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, ప్రత్యేకించి ఒక మెడికల్ కిట్టును ఏర్పాటు చేసి అందులో ప్రత్యేకంగా ఓ ఆర్ఎస్ పాకెట్లు, మందులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో తాగునీరు, లైట్లు, ఫ్యాన్ వంటివి ఏర్పాటు చేశామని అందువల్ల జిల్లాలోని ఓటర్లందరూ పెద్ద ఎత్తున మే 13 వ తేదీ నిర్వహించే లోకసభ ఎన్నికల పోలింగ్‌లో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. నల్గొండ పార్లమెంటుకు నిర్వహించే ఎన్నికలను పరిశీలించేందుకుగాను కేంద్ర ఎన్నికల సంఘం జిల్లాకు సీనియర్ ఐఏఎస్ అధికారి మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశిని సాధారణ పరిశీలకులుగా నియమించిందని, అన్ని పార్టీల అభ్యర్థులు అలాగే జిల్లా ప్రజలు ఎన్నికలకు సంబంధించి ఏవైనా ప్రత్యేకించి ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనకు సంబంధించి వీరి అధికారిక ఫోన్ నెంబర్ 7337046757కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని తెలిపారు. జిల్లా ఎస్పీ చందన దీప్తి మాట్లాడుతూ లోక సభ ఎన్నికల ప్రవర్తనా నియమాలు అమలలో భాగంగా ఇదివరకే నగదు, మద్యం ,ఇతర విలువైన ఆభరణాలు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికలకు కేవలం రెండు వారాలు మాత్రమే మిగిలి ఉన్నందున మరింత జాగ్రత్తగా అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు. 50 వేలకు మించి నగదు వెళ్లేవారు సరైన విధంగా ఆధారాలతో సహా వెళ్లినట్లయితే ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడడం జరుగుతుందని, అక్రమంగా తీసుకువెళ్లే నగదు బంగారు మద్యం తదితర వాటిని విడుదల చేసే విషయంలో తక్షణమే స్పందిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ మీడియా ప్రతినిధుల సమావేశానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, నల్గొండ లోకసభ ఎన్నికల డిప్యూటీ రిటర్నింగ్ అధికారి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ తదితరులు హాజరయ్యారు.

# కారు గుర్తు పై ఓటు వేసి ఒక్క ఆవకాశం ఇవ్వండి

(మొదటిపేజీ తరువాయి)

గడువులు పెడుతు ఓట్లు వేస్తు దాటవేయాలని చూసాఉత్తన్నరని కాని ప్రజలు నమ్మరని అన్నారు అందు వల్లా కృష్ణా రెడ్డి కారు గుర్తకు ఓటు వేసి అత్యదిక మేజార్టితో గెలిపించాలని, ముఖ్యంగా దేవరకొండ ప్రాంతం నుండి అదిక మేజార్టిని ఇచ్చి చంద్రశేఖర్ రావుకి, మంత్రికి బహమతి ఇవ్వాలని ప్రజలను వేడుకున్నారు. ఈ సందర్బంగా రాష్ట్ర నాయకులు రమేష్ నాయక్, ఎమ్‌పిపి సునితా జనార్దన్ రావు, మండల పార్టి అధ్యక్షులు ఆర్.వి. రావు, రాఘువాచరాఇ, శ్రీనివాస్ రావు, కంకనా వెంకట్ రెడ్డి, మండల నాయకులు కార్యకర్తులు తదితరులు పాల్గొన్నారు.

## గుడిబండ గ్రామంలో

# ఏటీఎం చోరీకి తీవ్ర ప్రయత్నం

## కాలిబూడిదైన రూ. 8.12 లక్షల నగదు





కోదాడ, మేజర్ న్యూస్ : గుడిబండ గ్రామంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎం చోరీకి గుర్తు తెలియని వ్యక్తులు తీవ్రంగా ప్రయత్నించినట్లు ఎస్సై ఎం అనిల్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత గుర్తు తెలియని వ్యక్తులు ఏటీఎం రూములోకి వచ్చి సీసీ కెమెరాల మీద బ్లాక్ పెయింట్ స్ప్రే చేశారన్నారు. ఏటీఎంలోని డబ్బులు దొంగలించే నిమిత్తం పెద్ద పెద్ద కటర్లతో కటింగ్ చేస్తుండగా నిప్పురవ్వల కారణంగా అందులోని నగదు రూ. 8.12 లక్షలు కాలిపోయినట్లు వివరించారు. ఈ సంఘటనలో ఏటీఎం మెషీన్ కూడా కాలిపోయిందన్నారు. బ్యాంక్ మేనేజర్ రమావత్ నాగు నాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మాజీ మంత్రి జగదీష్ రెడ్డి వ్యాఖ్యాల పై ఖండన

## మంత్రి జగదీష్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పై మాట్లాడిన తీరు సరికాదు

## మండల పార్టీ అధ్యక్షుడు బూతుకూరు వెంకట్ రెడ్డి

నడిగూడెం,మేజర్‌న్యూస్:మంత్రి జగదీష్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పై మాట్లాడిన తీరు సరికాదని నడిగూడేం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బూతుకూరువెంకట్ రెడ్డి జగదీష్ రెడ్డి తీరుమార్చుకోక పోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సోమవారంమండల కేంద్రంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడారు.తమహాయం లో సంక్షేమ పథకాలు పక్కకు పెట్టి కాళేశ్వరం ముసుగులో వేల కోట్లు అక్రమంగా సంపాదించి గురువింద సామేత మాదిరిగా ఎంపీ ఎన్నికలప్రచారంలో మాట్లాడుతుంటే నలుగురు నవ్వుతున్నారని ఎద్దేవచేసారు. ఎమ్మెల్యే పద్మావతి 150 రోజుల పాలన లొ ఈ నియోజకవర్గ లోఈ మండలంలో లిఫ్ట్ ఇరుగేషన్,ఆర్‌ఆండ్‌బీడబుల్ రోడ్ల అభివృద్ధికి వందలకోట్లు మంత్రి ఉత్తమ్ సహకారంతోఅభివృద్ధి చేస్తుంటే విమర్శించడం సరికాదన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లొ మండలం నుంచి 5వేల మెజార్టీతో నియోజకవర్గంలో 60 వేల మెజార్టీ తో బీఆర్‌ఎస్‌పార్టీఅభ్యర్థిని తన్ని తరిమి వేయడం జరిగిందన్నారు.పదేళ్ళు మంత్రిగా ఉండి మండలానికిచేసింది ఏమిటని ప్రశ్నించారు.అందుకే గత ఎన్నికల్లొ కర్రు కాల్చి వార్త పెట్టారని రేపు జరుగబోయేఎంపీ ఎలక్షన్ లొ తమ అభ్యర్థికి వచ్చే మెజార్టీనీ చూసి మతిభ్రమించడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో నాయకులు నాగి రెడ్డి లింగా రెడ్డి, గుండు శ్రీను,బాణాల నాగరాజు, గుండు విజయ రామారావు, వేల్పుల సోమయ్య, కాసాని బిక్షం, ఎలుగూరి నాగరాజు, ఉపేందర్ ఉన్నారు.



# విద్యావంతులు, మేధావులు రేవంత్ రెడ్డికి మద్దతుగా నిలవాలి : డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు

- రాష్ట్ర అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి పాలన నిర్ణయాలు అభినందనీయం
- దేశంలో చట్టాలు అమలు కావాలంటే కాంగ్రెస్ గెలవాలి
- కాంగ్రెస్‌తోనే సమాచార హక్కు చట్టం సాధ్యమైంది



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ప్రస్తుతం జరగనున్న 18వ లోక్ సభ ఎన్నికల్లో విద్యావంతులు, మేధావులు కాంగ్రెస్ పక్షాన నిలబడి, రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తూ సుపరిపాలన అందిస్తు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని విజయపథంలో నడిపించేందుకు కృషి చేయాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో సోమవారం సమాచార హక్కు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో భారత జాతీయ చైర్మన్ సమాచార హక్కు పరిరక్షణ సమితి మరియు ఎలక్షన్ వాచ్ కమిటీ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాచార హక్కు చట్టం ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి జీవోను అందరికి ఆన్లైన్ విధానంలో అందుబాటులో ఉండేలా, ఆన్లైన్ విధానంలో ఆర్టిఐ దరఖాస్తులు స్వీకరించే విధానం సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని ఆయన అన్నారు. సమాచార హక్కు కమీషనర్ల ను మరియు మిగతా అన్ని కమిషన్ లను నియమానికి ప్రభుత్వం ముందుకు రావడం, బీసీ కుల గణన చేపడతామని ప్రకటించడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన ఐదు జాతీయ గ్యారెంటీ పథకాల్లో పేద మహిళలకు, రైతులకు, యువకులకు, శ్రామికులకు, విభిన్న కులాలకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రతి పేద మహిళకు ఏడాదికి ఒక లక్ష రూపాయలు ఇవ్వడం అనేది కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. మహాత్మా గాంధీ దేశానికి స్వాతంత్రం తెస్తే, జవహర్ లాల్ నెహ్రూ దేశ ఆర్థిక అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించారు. ఇందిరా గాంధీ బ్యాంకుల జాతీయకరణం చేయగా, రాజీవ్ గాంధీ దేశానికి టెక్నాలజీ పరిచయం చేశారు. సోనియాగాంధీ సమాచార హక్కు చట్టం తీసుకురాగా,ఇదే తరహాలో రాహుల్ గాంధీ పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా ఐదు గ్యారెంటీ పథకాలు అమలు చేయడం అభినందనీయం అన్నారు. దేశ సమగ్రతను, దేశభక్తి, బహుళ జాతుల సంస్కృతులను, లౌకికవాదం, సమానత్వం రక్షించబడాలంటే దేశంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ప్రభుత్వం దీర్ఘకాలిక నిర్ణయాలు అమలు చేయడంతో రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలన నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధికి దోహదం చేస్తున్నాయి. కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ విజన్ ను ముందుకు తీసుకుపోయే విధంగా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ పాలన ఉందన్నారు. కావున ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి, పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని ఎక్కువ లోక్ సభ స్థానాలు గెలిచే బాధ్యత తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ హయాంలోనే లోక్ పాల్ చట్టం, సమాచార హక్కు చట్టం, విద్యాహక్కు చట్టం, గృహహింస చట్టం, పేదలకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఇలా అనేక సంక్షేమ పథకాలు అమల్లోకి వచ్చాయన్నారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత ఉండేందుకు, ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందించేందుకు సమాచార హక్కు చట్టం వచ్చిందన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా సమాజంలో జరుగుతున్న అవినీతిని బయటకు తీసేందుకు ఆర్టిఐ కార్యకర్తలు నిత్యం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆర్టిఐ చట్టం వచ్చిన తర్వాత సామాన్యుడు గౌరవం పెంచిందని, గతంలో అధికారులు సామాన్యులను పరిగణలోకి తీసుకునేవారు కాదని, ఆర్టిఐ చట్టం అమల్లోకి వచ్చిన తరువాత 140 కోట్ల మంది ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన అవసరం అధికారులకు ఏర్పడిందన్నారు. సమాచార హక్కు చట్టం కమిషనర్లను కొద్ది రోజుల్లోనే నియమిస్తామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొనడం హర్షనీయమన్నారు. భారత జాతిపిత మహాత్మా గాంధీ కన్న కలలు నిజం కావాలంటే ఆర్టిఐ చట్టం పూర్తిస్థాయిలో అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారతదేశంలో గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను ప్రస్తుత పార్టీలు గుర్తించకపోవడం దారుణం అన్నారు. మేధావులు, ఉద్యోగులు, జర్నలిస్టులు అందరూ ఏకతాటిపై వచ్చి ప్రజాస్వామ్యంలో ఓటు పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఓటు ద్వారానే మన దేశ అభివృద్ధి ఆధారపడి ఉందని, దీనిని దేశంలోని యువత ప్రతి ఇంట్లో తమ కుటుంబ సభ్యులకు వివరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ బొమ్మరాబోయిన కేశవలు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంలో రాజకీయ నాయకులు కూడా భాగస్వామ్యం కావాలని, ఆ దిశగా ప్రభుత్వాలు చొరవ చూపాలన్నారు. కొందరు ఓటర్లను డబ్బులు, మద్యం ద్వారా ప్రభావితం చేసేందుకు కృషి చేస్తున్నారని దానిని తిప్పి కొట్టాల్సిన బాధ్యత యువత పైన ఉందని ఆయన తెలిపారు. దీనిని మేధావి వర్గం ఆలోచన చేసి, తిప్పికొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కేశవలు మాట్లాడుతూ ఓటరు చేతన్యం సి విజిల్ యాప్ పై ప్రతి పౌరుడు అవగాహన కల్పించేందుకు ప్రతి ఆర్ టి ఐ కార్యకర్తలు మరియు విద్యావంతులు కృషి చేయాలనీ పిలుపినిచ్చారు. ఈ సందర్భంగా జలాశధన సమితి అధ్యక్షుడు దుశ్చర్ల సత్యనారాయణ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పై అవగాహనం పెంచుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ పంచాయతీరాజ్ ఏం ఏ కరీం గారు మాట్లాడుతూ పారదర్శకత కొరకు సమాచారు హక్కు చట్టం ఉపయోగ పడుతుందరు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు పరిరక్షణ సమితి రాష్ట్ర కన్వీనర్ కన్నె బోయిన ఉషా రాణి ఓటు హక్కు ఉపయోగం పై సభ్యులతో ప్రతిజ్ఞ చేపించారు.హైదరాబాద్ సిటీ అధ్యక్షుడు ఎస్ డి లూకమాన్ అలీ మరియు హెచ్ ఆర్ సి అధ్యక్షుడు సామా రామ్ మోహన్ కార్యదర్శి శంకర్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# అమెజాన్ పేతో వ్యయభరితం కాని వేసవి ఉపశమనం కోసం ప్రణాళిక చేయండి!

హైదరాబాద్ ,మేజర్ న్యూస్: అమెజాన్ పే ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ తో మీ ఆదాలు అత్యధికం చేసుకోండి! ప్రైమ్ సభ్యులు అన్ని కొనుగోళ్లుపై 5% వరకు నాన్-ప్రైమ్ సభ్యులు 3% వరకు క్యాష్ బాక్ ను ఆనందించవచ్చు. వేసవి వచ్చేసింది, మీరు కలలు కనే వెకేషన్ గురించి ప్రణాళికను ఆరంభించే సమయం ఇది. ఇలా ఊహించండి, సూర్య కిరణాలు మెరుస్తున్నాయి, అలలు ఎగిసిపడుతుతున్నాయి, సాహసాల ఉత్తేజం అంతా వ్యాపించింది. మీ బీచ్ టోపీలు పట్టుకోండి, ఎందుకంటే మేము మీ వెకేషన్ ప్రణాళికా ఆటను సరికొత్త స్థాయికి తీసుకువెళ్లబోతున్నాం! అమేజాన్ పేతో, మీ ట్రిప్ ను నిర్వహించడం ఎన్నడూ లేనంత సులభం. బుకింగ్స్ ఒత్తిడి విసుగు కలిగించే ప్రయాణాలకు వీడ్కోలు చెప్పండి సౌకర్యం ఉత్తేజభరితమైన బహుమతుల ప్రపంచంలోకి అడుగు పెట్టడానికి సిద్ధంగా ఉంటుంది. విమానాలు, క్యాబ్, హోటల్ బుక్కింగ్స్ నుండి వినోదాత్మకమైన ప్రయాణ గాడ్జెట్స్ వరకు మేము ఉత్తమంగా వేసవి నుండి తప్పించుకునే ప్రణాళిక చేసాము. కాబట్టి, సిద్ధంగా ఉండండి, మీ సన్ స్క్రీన్ తీసుకోండి అమేజాన్ పేతో మీ వేసవి విడిదికి పరుగులు తీయడానికి ప్రణాళిక చేద్దాం! బ్రౌజ్ చేయండి విమానాలు బుక్ చేయండి, అమేజాన్ పేతో మీ ప్రయాణ టిక్కెట్స్ బుక్ చేయడం ప్రారంభించండి, అంతర్జాతీయ విమానాల పై రూ.5000 వరకు తగ్గింపు డొమేస్టిక్ విమానాలపై 10% వరకు తగ్గింపు పొందండి, అనుభవాన్ని ఇబ్బందిరహితంగా, వేగవంతంగా చేయండి. మీ బస అప్ గ్రేడ్ చేయండి: మీ విమానాలు బుక్ అయ్యాక, బస చేయడానికి ఉత్తమమైన ప్రదేశాన్ని కనుగొనే సమయం గురించి ఆలోచించాలి. మీరు ప్రశాంత మైన వెకేషన్ అద్దెకి తీసుకోవాలని లేదా విలాస వంతమైన హోటల్ తీసుకోవాలని ప్రాధాన్యత నిచ్చినప్పుడు, మీ బడ్జెట్ ప్రాధాన్యతలకు సరిపోయే ఎన్నో ఆప్షన్స్ ను మీరు కనుగొంటారు. మీ హోటల్ బసలు బుక్ చేయడానికి అమేజాన్ పేని అన్వేషించండి. మీ బుక్కింగ్స్ పై 30% వరకు ఆనందించండి! సులభంగా క్యాబ్ తీసుకోండి: విమానాశ్రయం నుండి, హోటల్ కు, మీ గమ్యస్థానానికి రాకపోకలు చేయడాన్ని పరిశీలిస్తున్నారా? విచారించకండి, మిమ్మల్ని కాపాడటానికి ఏకైక పరిష్కారం ఇదిగో ఇక్కడ ఉంది! ఉత్తేజభరితమైన బహుమతులతో పాటు బుక్కింగ్ క్యాబ్స్ సౌలభ్యంతో ఓలా, ఊబర్ లపై వన్-క్లిక్ చెల్లింపులతో మీ కుటుంబం యొక్క ట్రిప్స్ ను మరింత వినోదాత్మకంగా చేయడానికి అమేజాన్ పే బ్యాలెన్స్ ను తనిఖీ చేయండి! ఇది మాత్రమే కాదు, ప్రైమ్ సభ్యులు తమ ఊబర్ రైడ్స్ పై 5% వరకు క్యాష్ బాక్ ను కూడా ఆనందించవచ్చు. ఫ్యాషన్ సౌందర్య ఆనందంలో లీనమవ్వండి: అమేజాన్ పేతో .పై షాపింగ్ చేయడం ద్వారా మీ వేసవి ట్రిప్ కోసం మీకు అవసరమైన ప్రతిది మీ వద్ద ఉందని నిర్ధారించండి. ఆధునికమైన ఫ్యాషన్ దుస్తులు, సన్ గ్లాసెస్, ఫ్యాషన్ యాక్ససరీస్ నుండి సౌందర్య అవసరాలైన మాయిశ్చరైజర్స్, ఐలైనర్స్, కాజల్, ప్రైమర్, పెర్ఫ్యూమ్స్, ఫోల్డబుల్ హెయిర్ డ్రైయర్స్, మేకప్ కిట్స్ ఇంకా ఎన్నో వాటి వరకు తలలు తిప్పి మీ వైపు చూసేలా చేయండి. గ్యారంటీ బహుమతులు కూడా ఆనందించడానికి అమేజాన్ పే యూపీఐ ద్వారా చెల్లించండి! కాబట్టి, ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రణాళిక చేయండి ఎందుకంటే సౌందర్యం ఎలాంటి ప్రయాణం కోసం వేచి ఉండదు! ప్రయాణ అవసరాలతో కనక్ట్ చేయబడి ఉండండి: .పై ట్రావెల్ బ్యాగ్స్, ట్రావెల్ అడాప్టర్స్, నాయిస్-కాన్సిలింగ్ హెడ్ ఫోన్స్ వంటి అవసరాలను కొనుగోలు చేయడం ద్వారా ప్రయాణించేటప్పుడు కనక్ట్ చేయబడి ఉండండి. అమేజాన్ పే ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ తో చెల్లించండి, దీనిలో ప్రైమ్ సభ్యులు 5% క్యాష్ బాక్ ఆనందించవచ్చు, ఇతరులు తమ అన్ని కొనుగోళ్లుపై 3% క్యాష్ బాక్ పొందవచ్చు. ఇంకా, ప్రయాణానికి సరిపోయే టాయిలెటరీస్ నుండి పోర్టబుల్ ఛార్జర్స్ వరకు ప్యాకింగ్ క్యూబ్స్ వరకు, మీ అనుభవం సౌకర్యవంతంగా బహుమాన పూర్వకంగా చేయడానికి అమేజాన్ పేతో చెల్లించండి. అమేజాన్ పేతో ఒత్తిడి లేదా ఇబ్బంది లేకుండా వేసవి నుండి ఉత్తమమైన ఉపశమనం కోసం ప్రణాళిక చేయండి మరియు ఆనందించండి. కాబట్టి కలలు కనడం, అన్వేషించడం,మీ తదుపరి వేసవి సాహసాన్ని నేడే బుకింగ్ చేయడాన్ని ప్రారంభించండి.

# గెలుపే లక్ష్యంగా ముందుకు గెలుపు మనదే : శిరీష సత్తూర్



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని మహిళా కాంగ్రెస్ నాయకురాలు శిరీష సత్తూర్ స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా చేవెళ్ల కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలువు కాంక్షిస్తూ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ లోని పలు ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మహిళల నుండి అనూహ స్పందన లభిస్తుంది. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల హామీలతో అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదు గ్యారంటీలను అమలు చేసి ప్రజల్లో నిజాయితీని నిరూపించుకుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో ఎంతో మేలు జరిగిందని, ఆరోగ్యశ్రీని పది లక్షలకు పెంచడం, 200 యూనిట్ల కరెంటు ఉచితంగా ఇవ్వడం, 500లోకే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం లాంటి పథకాలు చరిత్రలో చారిత్రాత్మక ఘట్టాలన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలకు ఎంపికైన సీనియర్ రెసిడెంట్లకు నియామక ఉత్తర్వులు జారీ



కొంపల్లి మేజర్ న్యూస్ : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి, డాక్టర్ టి రఘునాథస్వామి, కుత్బుల్లాపూర్ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్, డాక్టర్ వి మురళీకృష్ణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయములో ప్రభుత్వ వైద్య కళాశాలకు ఎంపికైన సీనియర్ రెసిడెంట్లకు సోమవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు.

## నాంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నేతలతో సమావేశం అయిన మాజీ మంత్రి మహ్మద్ మహమూద్ అలీ




అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని సోమవారం రాష్ట్ర మాజీ మంత్రి మహ్మద్ మహమూద్ అలీ ఆధ్వర్యంలో నాంపల్లి నియోజకవర్గంకు చెందిన బి.ఆర్.ఎస్. పార్టీ ముఖ్య నేతలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం బి.ఆర్.ఎస్.నాంపల్లి నియోజకవర్గం ఇన్‌ఛార్జీ సిహెచ్. ఆనంద్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో మాజీ మంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ పటిష్టత,పార్టీ కార్యక్రమాలు,ఓటర్లవద్దకువెళ్ళి పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను వివరించి, సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి టి. పద్మారావుగౌడ్ గెలుపుకోసం అహర్నిశలు పాటుపడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మహ్మద్ మహమూద్ అలీని ప్రత్యేకంగా ఇన్‌ఛార్జీ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్ శాలువాకప్పి ఘనంగా సత్కరించారు.

# బైబిల్ స్కూల్ ప్రారంభం

## పాస్టర్ రెవరెండ్ డాక్టర్ వి.ఏసయ్య






కోదాడ, మేజర్‌న్యూస్ : నయానగర్ బాప్టిస్ట్ చర్చిలో వారం రోజుల వెకేషన్ బైబిల్ స్కూల్, సండే స్కూల్ టీచర్స్ ట్రైనింగ్ తరగతులను పాస్టర్ రెవరెండ్ డాక్టర్ వి ఏసయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా సేవా భారత్ సూర్యపేట జిల్లా సూపర్ వైజర్ ఏనుష్ టీచర్లకు అవగాహన కల్పించారు. పాస్టర్ ఏసయ్య మాట్లాడుతూ వారం రోజుల పాటు బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత భోజన సౌకర్యం కల్పిస్తున్నట్లు వివరించారు. వేసవి తరగతుల పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. క్రిస్టియన్ కో ఆప్షన్ సభ్యురాలు వంటెపాక జానకి ఏసయ్య, ద్రాక్షవల్లి, తబిత, జీవని, నాన్సీ, లెన్సి, అనూష, జగ్గు నాయక్, రాంబాబు పాల్గొన్నారు.

# సొంతగూటికి

# పెలిమెల్లి శ్రీధర్ గౌడ్

## శ్రీధర్ గౌడ్‌ను

## పార్టీలోకి ఆహ్వానిస్తున్న విప్ బీర్ల అయిలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : పట్టణంలో బీఆర్ఎస్‌కు షాక్ తగిలింది. ఆ పార్టీ పట్టణాధ్యక్షుడు, యాదాద్రి దేవస్థానం మాజీ ధర్మకర్త పెలిమెల్లి శ్రీధర్ గౌడ్ సొంత గూటికి చేరారు. సోమవారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అయిలయ్య మాట్లాడుతూ శ్రీధర్ గౌడ్ చేరికతో కాంగ్రెస్‌కు మరింత బలం చేకూరుతుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. ఒకటే లెక్క 14 సీట్లు పక్కా అని ప్రభుత్వ విప్ అన్నారు. సుమారుగా 100 మంది కాంగ్రెస్ పార్టీలో ఆలేరు మండలం కొలనుపాక గ్రామం నుండి కూడా కాంగ్రెస్ పార్టీలోకి చేరినారు. మాజీ వైస్ ఎంపీపీ శివరాత్రి దానయ్య, దార నవీన్, కొనపురం రాజు తదితరులు కాంగ్రెస్‌లో చేరారు. గుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు కానుగు బాలరాజు గౌడ్, బందారపు భిక్షపతి గౌడ్, నాయకులు గడ్డమీది మాధవులు గౌడ్, ముఖ్యర్ల మల్లేష్ యాదవ్, ఎరుకల హేమేందర్ గౌడ్ పాల్గొన్నారు.



# అన్నదానం మహాదానం

## మునిసిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : అన్నదానం మహా దానం అని మునిసిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు పేర్కొన్నారు. పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో మాలధారులకు దాతలు నిర్వహించిన అ్నదానాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అన్నదాతలు రంజిత్, సీతారావమ్మ, సూర్యప్రకాష్, శోభారాణిలు సహకరించారు. ఆలయ పూజారి కృష్ణ, మల్లెల అనంతచారి, వెంకటకృష్ణ, పుల్లయ్య, సతీష్, కృష్ణ, మాలధారణ స్వాములు పాల్గొన్నారు.

## భాజపా పార్లమెంట్ అభ్యర్థి

# బూర నర్సయ్య గౌడ్ గెలుపు ఖాయం

## పోలోజు శ్రీధర్ బాబు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : రాబోయే పార్లమెంటు ఎన్నికలలో పార్లమెంట్ భాజపా అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ గెలుపు ఖాయమని చౌటుప్పల్ బిజెపి ఫ్లోర్ లీడర్, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం పత్రిక సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గతంలో పార్లమెంట్ అభ్యర్థిగా నియోజకవర్గ ప్రజలకు ఎనలేని సేవలు అందించారని ఎంపీగా ఉన్నప్పుడు నియోజకవర్గ ప్రజలకు అందరికీ ఎంతో ఎనలేని సేవలు అందించారని అన్నారు. అదేవిధంగా బూర నర్సయ్య గౌడ్ ఎంపీగా అనుభవం ఉన్న వ్యక్తి అని కాబట్టి రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఆయనను గెలిపించుకున్నట్లయితే భువనగిరి నియోజకవర్గంలో ఉన్న సమస్యల పట్ల పూర్తి అవగాహనతో ఉంటారని అందుకోసం ఆయనను మనం అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కేంద్రంలో రాబోయే ప్రభుత్వానికి బూర నర్సయ్య గౌడ్‌ని గెలిపించి కాబోయే ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మద్దతు తెలపాలని నియోజకవర్గ ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేసిన వివిధ పథకాల వలన బడుగు, బలహీన నిరుపేద వర్గాల ప్రజలకు, ముస్లిం మైనార్టీ ప్రజలకు ఎంతో మేలు చేశారని దేశ ప్రజల సంక్షేమం కొరకు ఎన్నో పథకాలు తీసుకొచ్చి దేశాన్ని ముందంజలో నడపడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. నరేంద్ర మోడీని ప్రధానిగా చేసినట్లయితే దేశం ప్రపంచంలోనే మొదటి స్థానంలో నిలపడానికి అవకాశాలు మెండుగా ఉన్నాయని అన్నారు. కనుక నియోజకవర్గ ప్రజలు బూర నర్సయ్య గౌడ్‌ని గెలిపించి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి మద్దతుగా బూర నర్సయ్య గౌడ్‌ను భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పార్లమెంటుకు పంపించాలని ఆయన కోరారు. ఎన్నికలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మద్దతుగా నిలిచినట్లయితే ప్రపంచంలోనే భారతదేశాన్ని అగ్రస్థానంలో నిలబెడతారని ధీమా వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలో ఉంటేనే దేశానికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంస్కరణలు ప్రపంచవ్యాప్తంగా ఎంతో గుర్తింపు సాధించాయని అన్నారు. నరేంద్ర మోడీ మరో దఫా భారతదేశ ప్రధానమంత్రిగా ఉన్నట్లయితే భారతదేశ ఖ్యాతి ఎంతో ఉన్నతమైన స్థితికి ఎదిగి అభివృద్ధి సాధిస్తుందని కనుక ఈ పార్లమెంటు ఎన్నికలలో ప్రతి భారతీయుడు నరేంద్ర మోడీ ప్రభుత్వానికి మద్దతు తెలిపి ఆయనను దేశ ప్రధానిగా ఎన్నుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కాబట్టి రాబోయే ఎన్నికలలో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బురా నర్సయ్య గౌడ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం వస్తే దేశానికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. కేంద్ర నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇతర ఖర్చులకు వినియోగిస్తూ వాటి వివరాలను ప్రజలకు తెలపడం లేదని వాపోయారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకువచ్చి ప్రజలను అనేక రకాలుగా ఆదుకున్నదని గుర్తు చేశారు రానున్న పార్లమెంట్ ఎన్నికలలో భువనగిరి నుంచి పోటీ చేసే భాజపా అభ్యర్థి బూరా నర్సయ్య గౌడ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకున్నట్లయితే కేంద్ర ప్రభుత్వంలో మంత్రిగా స్థానం దక్కే అవకాశాలు ఉన్నదని దాని ద్వారా భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

# మాకే మొదటి

# ప్రాధాన్యత ఇవ్వాలి

## యాదగిరిపల్లి వాసులు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి దేవాలయ అభివృద్ధిలో భాగంగా యాదగిరిగుట్ట పక్కన యాదగిరి పల్లి గ్రామ ప్రజలు జీవన ఉపాధి కోల్పోయారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం సన్నిధిలో ఉన్న యాదగిరి పల్లి గ్రామ సన్నిధిలో ఉన్న యాదగిరిపల్లి గ్రామ ప్రజలు ఎన్నో ఏండ్లుగా వ్యవసాయ భూములను నమ్ముకొని వ్యవసాయం చేసుకుంటూ ఉన్నారు. దేవాలయ అభివృద్ధిలో భాగంగా యాదాద్రి కొండ చుట్టూ వలయ రహదారి ఏర్పాటు చేయడంతో చాలామంది వ్యవసాయ భూములు తోపాటు ఇళ్లను కూడా కోల్పోయారు. దీంతో యాదగిరిపల్లి గ్రామ యువత ఏ పని లేకుండా వారు మద్యంకు, అలాగే జూదంకు అలవాటు పడ్డారని యాదగిరి పల్లి గ్రామ పెద్దలు ఆవేదన వ్యక్తం చేశారు.వారు యాదాద్రి ఆలయ ఈవో, అనువంశిక ధర్మకర్త వారికి విన్నపిస్తూ యాదగిరిపల్లి వాసులకు కొండపైన ఉద్యోగ అవకాశాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని వారు కోరారు. ఈవో కు వినతి పత్రం ఇచ్చే సమయంలో నాగరాజు, యాదగిరిపల్లి వాసులు ఉన్నారు.

# ముగిసిన లక్ష్మీనరసింహస్వామి

# జాతర ఉత్సవాలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం మదనాపురం గ్రామంలో స్వయంభుగా వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా జాతర ఉత్సవాలు ముగిసినావి. చివరి రోజు భక్తులు పోటెత్తారు. జాతరకు వచ్చిన భక్తులకు ఉత్సవాలకు ఆర్థిక సాయం చేసిన వ్యక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ దేరంగుల. మహేష్ కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మాజీ జెడ్పిటిసి జంగిటి నరసింహ యాదవ్, జిల్లా యువ నాయకులు జంగిటి. శ్రీనివాస్ యాదవ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు జే.శివ మాజీ ఉపసర్పంచ్ సలీం, ఎండోమెంట్ అధికారులు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయంలో పూజలు చేసిన పూజారులకు సీతారాములు, రవి, శ్రీనుకు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# దేశంలో వచ్చేది

# కాంగ్రెస్ ప్రభుత్వం

## ఎంపీటీసీ వసంత్ నాయక్

చింతపల్లి, మేజర్‌న్యూస్ : దేశంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, పోలేపల్లి రాంనగర్ ఎంపీటీసీ వసంత్‌నాయక్ అన్నారు. పాలెం తండా గ్రామపంచాయతీ లోని శుభకార్యంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. నేనావత్ రాము సరోజ కూతురు అంకిత ఉపేందర్ వివాహ వేడుకల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సభావత్ రామోజీ వివాహం సందర్భంగా రూ.5116 ఆర్థిక సాయం చేశారు. గ్రామంలో జరిగే ప్రతి పేల్లి వేడుకలకు ఆర్థిక సాయం చేయడం పట్ల రామోజీకి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ వివాహ కార్యక్రమంలో గ్రామానికి చెందిన నరేందర్, పాండు, గోపి, రాజేష్, జబ్బర్, రాము, తార్య, లాలు, తరుణ్, లక్ష్మణ్, శ్రీహరి, విజయ్, భీమ తదితరు ఉన్నారు.



## శ్రీ మాతృ సేవా సమితి ఆధ్వర్యంలో

# బియ్యం అందజేత



బీబీనగర్,మేజర్,న్యూస్ః మండలంలోని వెంకిర్యాల గ్రామంలో పెద్ద రాముల మొగులమ్మ ఇటీవల మృతి చెందారు.సోమవారం మొగులమ్మ దశదిన కర్మకు శ్రీ మాతృ సేవా సమితి ఆధ్వర్యంలో సభ్యులు 50 కేజీల బియ్యం మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా శ్రీ మాతృ సేవా సమితి అధ్యక్షులు తలారి మల్లేష్ మాట్లాడుతూ నిరుపేదలను ఆదుకోవడమే శ్రీ మాతృ సేవా సమితి లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సత్యనారాయణ,చింతల మహిపాల్ రెడ్డి, జంగయ్య, అనిల్, టంగుటూరి గణేష్,కంటే మహేష్,టంగుటూరి శివ,మార్త మహేందర్, రాజు, శ్రీనివాస్,భాస్కర్,నోముల శ్రీరాములు,చెరుకు ఎల్లేష్ గౌడ్,ఉప్పల వెంకటేష్, చిలుగు రాజు,వెంకటేష్,విజయ్,నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల కేంద్రంలో

# పెళ్లిరోజు వేడుకలు, అన్నదానం



కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : అశోక్ నగర్‌లోని శనగల రాధా కృష్ణ దివ్యాంగుల కేంద్రంలో పెళ్లి రోజు వేడుకలు, అన్నదానం నిర్వహించారు. నడిగూడెం మండలం కాగిత రామచంద్రాపురంకు చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు ముదిరెడ్డి నళిని, వెంకటరెడ్డి దంపతుల పెళ్లి రోజు సందర్భంగా అన్నదానం నిర్వహించారు. దివ్యాంగుల మధ్య వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. దివ్యాంగులు, అనాథలను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. రూ.5 వేల నగదును నిర్వాహకులకు అందజేశారు. అలుగుపల్లి మాధవరెడ్డి, నిర్వాహకులు పాల్గొన్నారు.

# వివాహ వార్శికోత్సవం సంధర్భంగా అనాధశ్రమంలో అన్నదానం

నడిగూడేం,మేజర్‌న్యూస్:నడిగూడేం మండలం కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు ముదిరెడ్డి నళిని వెంకట్ రెడ్డి దంపతుల వివాహా వార్శికోత్సవం సంధర్భంగాకోదాడ శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల కేంద్రంలోఅన్నాదానం నిర్వహించారు.ఈసంధర్భంగా ఆమే మాట్లాడుతు అనాధశ్రమంలొఅన్నదానంన్విహించడం ఆనందంగా ఉందన్నారు.ఈసంధర్భంగా దాతలను సంస్థ నిర్వాహకులు దాతలను అభినందించారు.



## భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి

# బూర నర్సయ్య గౌడ్ గెలుపు ఖాయం

- బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పెంబల్ల జానయ్య

- దేశ ప్రధానిగా నరేంద్ర మోదిని ఎన్నుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది

- ఎంపీగా అనుభవమున్న బూర నర్సయ్యగౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలి



మునుగోడు, మేజర్‌న్యూస్ : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ గెలుపు ఖాయమని బిజెపి మునుగోడు మండల పార్టీ అధ్యక్షులు పెంబల్ల జానయ్య ధీమా వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులుగా ఉన్నప్పుడు బూర నర్సయ్య గౌడ్ నియోజకవర్గ ప్రజలకు ఎనలేని సేవలు అందించారని తెలిపారు. బూర నర్సయ్య గౌడ్ ఎంపీగా అనుభవమున్న వ్యక్తి అని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఆయనను గెలిపించుకున్నట్లయితే భువనగిరి నియోజకవర్గంలో ఉన్న సమస్యల పట్ల పూర్తి అవగాహనతో ఉంటారని తెలిపారు.అందుకోసం ఆయనను భువనగిరి పార్లమెంట్ సభ్యులుగా అత్యధిక మెజార్టీతో గెలిపించుకోలన్నారు. కేంద్రంలో రాబోయే ప్రభుత్వానికి బూర నర్సయ్య గౌడ్‌ను గెలిపించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మద్దతు తెలిపాలని నియోజకవర్గ ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేసిన వివిధ పథకాల వలన బడుగు, బలహీన నిరుపేద వర్గాల ప్రజలకు ,ముస్లిం మైనార్టీ ప్రజలకు ఎంతో మేలు జరిగిందన్నారు.దేశ ప్రజల సంక్షేమ కొరకు ఎన్నో పథకాలు తీసుకొచ్చి దేశాన్ని ముందంజలో నడపడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎంతో కృషి చేససిందన్నారు. నరేంద్ర మోడీని ప్రధానిగా చేసినట్లయితే దేశం ప్రపంచంలోనే మొదటి స్థానంలో నిలవడానికి అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మద్దతుగా నిలిచినట్లయితే ప్రపంచంలోనే భారతదేశాన్ని అగ్రస్థానంలో నిలబెడతారని ఆయన దీమా వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలో ఉంటేనే దేశానికి ఎంత మేలు జరుగుతుందన్నారు.నరేంద్ర మోడీ మరో దఫా భారత దేశ ప్రధానమంత్రిగా ఉన్నట్లయితే భారతదేశ ఖ్యాతి ఎంతో ఉన్నతమైన స్థితికి ఎదిగి అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి భారతీయుడు నరేంద్ర మోడీ ప్రభుత్వానికి మద్దతుగా తెలిపి ఆయనను దేశ ప్రధానిగా ఎన్నుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని నియోజకవర్గ ప్రజలకు, యువతకు, కార్యకర్తలకు అయన పిలుపునిచ్చారు.

## ఉత్తమ్ పద్మావతి యువసేన ఆధ్వర్యంలో

# ప్రజల దాహార్తి తీర్చడం అభినందనీయం

నడిగూడేం, మేజర్‌న్యూస్ : ఉత్తమ్ పద్మావతి యువసేన ఆధ్వర్యంలోప్రజల దాహార్తి తీర్చడం అభినందనీయం అనీ స్థానిక ఎంపిటీసీ గుండు శ్రీను,మాజీ సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌లు అన్నారు.సోమవారం మండల కేంద్రంలొ స్థానిక ఆంజనేయ



స్వామి గుడి వద్ద ఉత్తమ్‌పద్మావతి యువసేన ఆధ్వర్యంలొ ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు.వేసవి తీవ్రత అధికంగా ఉండటవల్ల బాట సారులకు చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఉత్తమ్‌పద్మావతి యువసేన మండల అధ్యక్షుడు, మండల ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్‌ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలొ నాయకులు పగడాల ప్రభాకర్‌రెడ్డి,జిల్లాబీసీ సంఘం నాయకులు కాసాని శివలింగం,కాసాని వెంకన్న,ఎలక రామి రెడ్డి,వేపూరి తిరపతమ్మ సుధీర్, యూత్ కాంగ్రేస్ మండలకార్యదర్శి గుండు మహేందర్,మాజీ వార్డు సభ్యులు పల్లపు శ్రీను, దున్న లింగయ్య,నాగవరపురాము,గుండు విజయ రామారావు,దున్న నాగరాజు, వల్లెపు శ్రీను, కాసాని శివ,దున్న శ్రీకాంత్,దినేష్ రాజీవ్, శ్రీను నరహరి, గోపినాథ్, మురళి, నాగరాజు, రాజా, నాని,రామిరెడ్డి,ఖుషి,విజయ్, సందీప్, మహేష్, వంశీ నరేష్ రాహుల్ ఉన్నారు.

# సీఎం సహాయనిధి పేదల పాలిట వరం లాంటిది

– మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో చౌటుప్పల పట్టణ కేంద్రంలోని బంగారిగడ్డ 16,వ వార్డులో ఉండేటువంటి జనగల పార్వతమ్మ భర్త మల్లయ్యకి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 38,వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును, అలాగే చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని రెండో వార్డు తాళ్లసింగారం గ్రామంలో ఉండేటువంటి బండారి నాగేష్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 60 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చేతుల మీదగా సోమవారం వారికి అందజేయడం జరిగినది. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేదలపాటి వరమని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనా రెడ్డి, టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహా గౌడ్, బొబ్బిల్ల మురళీ, ఆవుల యేసు, ఎండి యెజాస్, కానుగుల వెంకటయ్య, రాఘవేంద్ర, చెవగోని వెంకటేష్ గౌడ్, ఎండి ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# మేడే దినోత్సవాన్ని కార్మికులు జయప్రదం చేయాలి

## పిల్ల శంకర్

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : ప్రపంచవ్యాప్తంగా జరిగే 138వ మే డే దినోత్సవమును కార్మికులు జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లశంకర్ పిలుపునిచ్చారు. సోమవారం చౌటుప్పల్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో మే డే దినోత్సవ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గం అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేసి డీజిల్, పెట్రోల్ అత్యవసర సరుకులను అధిక రేట్లకు పెంచి వాటిని అంబానీ, అదానిలకు కేంద్ర ప్రభుత్వం దారాదత్తం చేసిందన్నారు. యావత్ కార్మిక ప్రపంచం మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, ఉడుత రామలింగం, బద్దుల సుధాకర్, రాండి నరసింహులు, కొండూరు వెంకటేష్, టంగుటూరి రాములు, బెదరకోట యాదయ్య, గుండెబోయిన భాస్కర్, దాసరి యాదయ్య, శ్రీను పాల్గొన్నారు.



# న్యాయవాదుల సమస్యలపై ఐక్యంగా పోరాడాలి

## తెలంగాణ రాష్ట్రంలోని న్యాయవాదుల బార్ అసోసియేషన్ల పిలుపు




హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలోని న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలని రాష్ట్రంలోని బార్ అసోసియేషన్ల అధ్యక్షులు, కార్యదర్శులు పిలుపునిచ్చారు. హైకోర్టు బార్ అసోసియేషన్ నేతృాఎత్వంలో హైదరాబాద్లో ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 110 బార్ అసోసియేషన్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ. రవీందర్ రెడ్డి, డిఆర్ టి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి. కె. దేశ్పాండే తో పాటు జిల్లాల నుంచి హాజరైన పలువురు బార్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులు పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ న్యాయవాదులతో పాటు వారి కుటుంబ సభ్యులకు రూ. 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాల్సి ఉందన్నారు. జూనియర్ న్యాయవాదులకు రూ. 5 వేల చొప్పున స్టైఫండ్, పదేళ్ల పాటు న్యాయవాద వృాఎత్తిలో ఉండి ఇల్లు లేని వారికి ఇంటి స్థలాల కేటాయింపు వంటి డిమాండ్ల సాధనకు అందరం కలిసి ప్రయత్నిద్దామని తెలిపారు. అలాగే బార్ అసోసియేషన్ పదవీ కాలాన్ని ఏడాది నుంచి రెండేళ్లకు పెంచేలా బార్ కౌన్సిల్ చర్యలు తీసుకోవాల్సి ఉందని అన్నారు. అలాగే తెలంగాణ బార్ కౌన్సిల్ బార్ అన్ని బార్ అసోసియేషన్ల సమస్యలపై దృాఎష్టి సారించాలని కోరారు. సమస్యల పరిష్కారానికి సమర్ధవంతమైన

**యంత్రాంగాన్ని రూపొందించాలి: జీకె దేశ్ పాండే ...** ఈ సమావేశంలో డెబిట్స్ రికవరీ ట్రిబ్యునల్ (డి ఆర్ టి) బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి. కె. దేశ్ పాండే మాట్లాడుతూ ఈ సమావేశానికి హాజరైన సభ్యులు న్యాయవాద సమస్యల పరిష్కారానికి సమర్ధవంతమైన యంత్రాంగాన్ని రూపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా న్యాయవాద శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాల్సి ఉందని అన్నారు. కోర్టు లు విధించే జరిమానాలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు చెందేలా హైకోర్టు రిజిస్ట్రీ ఉత్తర్వులు జారీ చేసిందని, అ డబ్బును బార్ అసోసియేషన్లకు చెల్లించేలా న్యాయాధికారులు ఆదేశాలు జారీ చేయాల్సి ఉందని అన్నారు. అలాగే ఈకార్యక్రమంలో పలువురు అసోసియేషన్ అధ్యక్షులు మాట్లాడుత అసోసియేషన్ కార్యవర్గ పదవీకాల పరిమితి పెంచాల్సి ఉందని అభిప్రయాం వ్యక్తం చేశారు. కొన్ని బార్ అసోసియేషన్లు, ముఖ్యంగా మారు మూల జిల్లాల్లాకు చెందినవి ఆర్థిక వనరులు లేక ఇబ్బందులు ఎదుర్కంటున్నాయని సమావేశం దృాఎష్టికి తీసుకు వచ్చారు. సిఆర్ పిసి 41 ఎ వల్ల సామాన్య ప్రజలకు ఏమీ ఉపయోగం ఉండటం లేదని, దాని వల్ల న్యాయవాదులు కూడా నష్ట పోతున్నారని, దాని రద్దుకు పోరాటం చేయాల్సి ఉందన్నారు. అలాగే న్యాయవాదుల సంక్షేమ నిధికి ఏటా కొంత మొత్తం ప్రభుత్వం జమచేసేలా చూడాలని విన్నవించారు. ఈ సమావేశంలో హైకోర్టు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షురాలు దీప్తి, కార్యదర్శులు ఉప్పాల శాంతి భూషన్ రావు, జి సంజీవ రెడ్డి జిల్లెల, సంయుక్త కార్యదర్శి వాసిరెడ్డి నవీన్ కుమార్, డి ఆర్ టి బార్ అసోసియేష్ కార్యదర్శి రాఘవులు, పలు జిల్లా లనుంచి వచ్చిన అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

### బీజేపీతోనే ముదిరాజ్ అభివృద్ధి : సదానంద ముదిరాజ్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ముదిరాజ్ ల అభివృాఎద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని సదానంద ముదిరాజ్ అన్నారు. అనంతరం మే 2 వ తేదీన సాగర్ సొసైటీలో జరిగే ముదిరాజ్ ల ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించి సన్నాహక సమావేశాన్ని ఓబీసీ మోర్చా హైదరాబాద్ సెంట్రల్ ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సదానంద ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ కోసం బీజేపీ ఎంతో చేసిందని అయన అన్నారు. అదేవి దంగా ఓబీసీ మోర్చా హైదరాబాద్ సెంట్రల్ ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ మాట్లాడుతూ బీజేపీతోనే ఓబీసీల అభివృాఎద్ధి సాధ్యమని ఆయన పేర్కో న్నారు. ఈ సమావేశంలో నీరజా, మాధురి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లొ చేరిన లింగోజిగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాస్ రావు గారు..... కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్..

# కార్పొరేట్ కళాశాలలు, స్కూళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలి

## మాల మహానాడు జాతీయాధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ డిమాండ్

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఫీజుల పేరిట విద్యార్థులు వారి తల్లిదండ్రుల నెత్తురు తాగుతున్న కార్పోరేట్ విద్యా యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని మాల మహానాడు జాతీయాధ్యక్షుడు పబ్బతి శ్రీకృాఎష్ణ డిమాండ్ చేశారు. ఎలాంటి శాస్త్రీయ పద్ధతులు , నిబంధనలు పాటించకుండా శ్రీ చైతన్య ,నారాయణ, ఎన్నారై ,గాయత్రి ,రెసిడెన్స్ లాంటి విద్యా వ్యాపార సంస్థలు అడ్డగోలు ఫీజులు వసూలు చేస్తున్నారని ఆవేదన చెందారు. ఒక్క సంవత్సరానికి ఒక్కో విద్యార్థి నుంచి రూ 3 లక్షల ఫీజు వసూలు చేయడం వారి రక్తం తాగడమే అవుతుందని



చెప్పారు. తమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం మాదాపూర్ లోని శ్రీ చైతన్య ,నారాయణ సంస్థలను సందర్శించి అక్కడ ఉన్న పేరెంట్స్ ,సిబ్బంది ,అధికారు లతో మాట్లాడామన్నారు. ప్రభుత్వ విద్యను నాశనం చేస్తూ.. తమ సంస్థల్లో కనీస వసతులను కల్పించ కుండా విద్యను భ్రష్టు పట్టిస్తున్నారని వాపోయారు. కనుక తెలంగాణ ప్రభుత్వం వెంటనే ఫీజు రెగ్యులేషన్ కమిషన్ ఏర్పాటు చేసి అందరికీ విద్య అందుబాటులో ఉండేలా ఫీజులను నియంత్రించాలని విజ్ఞప్తి చేశారు.

### సాహితీ మేఖల 3 పుస్తకాల ఆవిష్కరణ



ముషీరాబాద్ / రవీంద్ర భారతి మేజర్ న్యూస్ :సాహితీమేఖల (చండూరు) ఆధ్వర్యంలో 3పుస్తకాల ఆవిష్కరణ రవీంద్ర భారతి లో ఘనంగా జరిగింది.కవి అత్తన్ సుందర దేశికులు రచించిన సుందరా రమం – పద్య గేయ కావ్యం ;కవి అత్తాన్ వరద దేశికులు రచించిన శ్రీక్రిష్ణ చరితామృాఎతం ; వరదా నందలహరి పుస్తకాల ఆవిష్కరణ జరిగింది.ముఖ్య అతిథి గా డాక్టర్ మామిడి హరిక్రిష్ణహాజరై సాహితీ మేఖల ప్రశస్తిని వివరించారు.తెలంగాణలో పద్య వికాసాన్ని వివరించారు.డాక్టర్.మసన చెన్నప్ప ;డాక్టర్ రంగాచార్య;అంబటిపూడి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి; మంచుకొండ చిన బిక్షమయ్య;డాక్టర్ ఇడికూడా సచిదానందం పాల్గొన్నారు.కార్య క్రమాన్ని సాహితీ మేఖల ప్రధాన కార్యదర్శి వున్నా అంజయ్య సమన్వయము చేశారు

# మిసెస్ ఇండియా తెలంగాణ 2024 పోటీలకు దరఖాస్తులు ఆహ్వానం,

## పోస్టర్ లాంచ్ త్వరలో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆడిషన్స్



హైదరాబాద్ ,మేజర్ న్యూస్: మిస్సెస్ ఇండియా తెలంగాణ 2024 పోటీలకు భాగ్యనగరం వేదికయింది. ఏపీ తెలంగాణలోని మహిళలు ఫ్యాషన్ రంగంలో రాణించాలనుకునే వారికి ఇది చక్కటి వేదిక అని నిర్వాహకులు మమత త్రివేది తెలిపారు.ఈ పోటీలకు సంబంధించిన పోస్టర్ గత ఏడాది విన్నర్స్ తో కలిసి లాంచ్ చేశారు.మిసెస్ ఇండియా తెలంగాణ అందాల పోటీలకు భాగ్యనగరం ముస్తాబవుతోంది. త్వరలో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆడిషన్స్ జరగనున్నాయి అని మిసెస్ ఇండియా తెలంగాణ నిర్వహకులు మమతా త్రివేది తెలిపారు. దానికి సంబంధించిన పోస్టర్ ని ఈ రోజు నగరంలో ప్రారంభించారు.ఈ మేరకు మమతా త్రివేది ఆధ్వర్యంలో హైదరాబాద్లో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు శ్రీమతులు పాల్గొన్ని తమ అనుభావాల ను పంచుకున్నారు. ఉమెన్ ఎంపవర్మెంట్ కోసం నిర్వహిస్తున్న ఈ పోటీలకు ఆసక్తిగల మహిళా మణులు ఆడిషన్స్ లో పాల్గొనవచ్చని మమత త్రివేది తెలిపారు. .. వెబ్ సైట్ లో ఆసక్తిగల మహిళలు పేర్లు నమోదు చేసుకోవాలని ఆమె కోరారు. వాట్స్ ఆఫ్ నంబర్ 9985845870.ఈ కార్యక్రమంలో మిసెస్ ఇండియా తెలంగాణ 2023, మిసెస్ ఇండియా 2024 మొదటి రన్నరప్ సుమతి చురుకంటి, ఛాయా దేవి మిసెస్ ఇండియా ఆంధ్రప్రదేశ్ 2023 విన్నర్ మిసెస్ ఇండియా 2024 రెండవ రన్నరప్, రాను శర్మ మిసెస్ ఇండియా తెలంగాణ 2023 విన్నర్, మిసెస్ ఇండియా 2024 మొదటి రన్నరప్, జి. స్మితే మిసెస్ ఇండియా తెలంగాణ 2023 రన్నరప్, మిసెస్ ఇండియా టైంలెస్ బ్యూటీ 2024 పాల్గొన్నారు. మహిళలందరూ ముందు కు వచ్చి మిసెస్ ఇండియా తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ ప్లాట్ఫామ్లలో ప్రతిభ ను నిరూపించుకోవచ్చు అని తెలిపారు.

### సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో మల్కాజిగిరి మరింత అభివృద్ధి శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మల్కాజిగిరి ఎంపి అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తే రాష్ట్ర ప్రభుత్వ ఆరు గ్యారెంటీలతో పాటు ఇండియా కూటమితో ఏర్పడే కేంద్ర ప్రభుత్వం నుంచి పాంచ్ న్యాయ్ పథకాలను ప్రజలకు అందజేయబడతాయని అలాగే సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి భారీగా నిధులు తీసుకువచ్చి మల్కాజిగిరిని అభివృాఎద్ధి చేస్తారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మల్కాజిగిరి ఎంపి అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ఎన్నికల ప్రచార కార్ర్యకమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో 8వ డివిజన్ శ్రీనివాసం అపార్ట్మెంట్స్, తిరు సంకల్ప విల్లాస్ 7వ డివిజన్ శ్రీనివాస నగర్ పార్క్ నందు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కెఎస్ఆర్ అభిమానులతో ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా అపార్ట్మెంట్ వాసులు వారికి ఉన్న సమస్యలను తెలపడం జరిగింది. దానికి కెఎస్ఆర్ సానుకూలంగా స్పందించి కాంగ్రెస్ పార్టీ మీకు ఎల్లవేళలా అండగా ఉంటుందని, సమస్యల పరిష్కారానికి తగ చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### మలక్పేట్ నియోజకవర్గంలోని అక్బర్బాగ్లో పర్యటించిన బిజెపి హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి కె.మాధవి లత

అబిడ్స్ జోన్ ఇన్ఛార్జ్,మేజర్న్యూస్ః బి.జె.పి.హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి కె. మాధవి లత సోమవారం మలక్పేట్ నియోజకవర్గంలోని అక్బర్ బాగ్ డివిజన్లోని పల్టన్,దయానంద్నగర్,శుశ్రుత కాలనీ,ఆనంద్నగర్ ప్రాంతాల్లో కె. మాధవి లత ఓపెన్ టాప్ జీవ్లో బస్తీల్లో పర్యటించి,పాదయాత్ర నిర్వహించి స్థానికులకు అభివాదం చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్,పార్టీ సీనియర్ నేతలు తదితరులు పాల్గొన్నారు.



# అవకాశవాద బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్‌ను ఓడించండి

## ప్రజల పక్షాన పోరాడే యండి.జహంగీర్‌ని గెలిపించండి

### – సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ పిలుపు



భువనగిరి, మేజర్‌న్యూస్ : పూట కొక్క పార్టీలు మార్చి అవకాశవాద రాజకీయాలు చేస్తూ ధనార్జనే ధ్యేయంగా ముందుకు వస్తున్న బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ ను ఓడించి ప్రజా సమస్యలపై అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించి పోరాటాలలో ముందుండి పనిచేస్తున్న సిపిఎం అభ్యర్థి యండి. జహంగీర్ ను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ పిలుపునిచ్చారు. ఆదివారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలోని సిపిఎం కార్యాలయంలో గ్రామ జనరల్ బాడీ సమావేశం ఏదునూరి మల్లేష్ అధ్యక్షతన సమావేశం జరుగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా భాస్కర్ పాల్గొని మాట్లాడుతూ గత పది సంవత్సరాల మోడీ బిజెపి పాలనలో దేశం అన్ని రంగాల్లో వెనుక బాటు గురైందని అన్నారు. భారత రాజ్యాంగాన్ని మొదలుకొని అన్ని రంగాలను బిజెపి సమూలంగా మార్చి తన మతోన్మాద మనువాద ఎజెండాను అమలు చేయడానికి చాలా పెద్ద ఎత్తున కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. కార్మిక హక్కులను కాలరాస్తూ చట్టాలను మార్చి పనిభారాలను పెంచిందని, వ్యవసాయ రంగాన్ని కూడా కార్పొరేట్ శక్తులకు తన అన్యాయులైన అంబానీ అదానీలకు కట్టబెట్టడానికి నల్ల చట్టాలు తెస్తే దేశవ్యాప్తంగా రైతాంగము వారి మద్దతుగా అన్ని వర్గాల ప్రజలు తిరుగుబాటుతో వెనుక కొట్టిన పరిస్థితి ఉన్నదని అన్నారు. ఇప్పటికే కీలక రంగాలైన రైల్వే ఎల్ఐసి పోస్టల్ టెలికం సంస్థలలో ప్రైవేటు పెట్టుబడులకు ఆహ్వానించి మొత్తం ప్రైవేట్ పరం చేయాలని బిజెపి ఆలోచన చేస్తుందని విమర్శించారు. మరోపక్క విపరీతమైన ధరలు పెంచి సామాన్య మానవులు నిత్యవసర వస్తువులను కొనితిని పరిస్థితుల్లో లేకుండా పోయిందని అన్నారు. విద్య వైద్యం ఉపాధి సంక్షేమం లాంటి విషయాలలో బిజెపి 10 సంవత్సరాల పాలనలో ఏనాడు పట్టించుకోలేదని విమర్శించారు. బిజెపి మరో మారు గెలిస్తే ఈ దేశంలో కార్మికులు కర్షకులు వ్యవసాయ కూలీలు బతికే పరిస్థితి ఉండదని, రాజ్యాంగం, పౌర హక్కులు, ప్రజాస్వామ్యం హరించబడతాయని అన్నారు ఇప్పటికైనా ప్రజలందరూ ఆలోచన చేసి బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించి సిపిఎం ను ఈ పార్లమెంటులో గెలిపించి ఈ ప్రాంత అభివృద్ధికి చేయూతనియాలని భాస్కర్ పిలుపు నిచ్చారు. ఇంకా ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మండల కమిటీ సభ్యులు గునుగుంట్ల శ్రీనివాస్, మాజీ సర్పంచి బొల్లెపల్లి కుమార్ పాల్గొని మాట్లాడగా. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు లావుడియా రాజు, గ్రామ శాఖ కార్యదర్శి అబ్దుల్లాపురం వెంకటేష్, ఏరియా కార్యదర్శులు ఎద్దులూరి వెంకటేష్, ముచ్చపతి బాలయ్య, నాయకులు యండి.జహంగీర్, కడారి కృష్ణ, షాపోద్దీన్, బొల్లెపల్లి పరమేష్, పిట్టల బాలరాజు, నరసింహ, వెంకటస్వామి, మహేందర్, స్వామి, సత్యనారాయణ, శివ పాల్గొన్నారు.

# నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొన్న కంకణాల



చింతపల్లి, మేజర్ న్యూస్ : మండలంలో శుభకార్యంలో రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి హాజరై చిరంజీవిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో శ్రీ చైతన్య ప్రభంజనం




భువనగిరి, మేజర్‌న్యూస్ : తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డ్ ప్రకటించిన ఫలితాలలో భువనగిరి పట్టణంలోని శ్రీ చైతన్య కో ఎడ్యుకేషన్ జూనియర్ కళాశాల విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరిచారు. రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి ర్యాంకులు సాధించిన ఘనత ఒక్క శ్రీ చైతన్యదే అని, ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా మా విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించినందుకు విద్యార్థులను అభినందించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వరుసగా ఎంపీసీ విభాగంలో కె.నవ్య 974/1000, బైపీసీ విభాగంలో ఎం.అర్చనా జ్యోతి 906/1000 సీఇసీ విభాగంలో ఎం.తేజస్వి 834/1000 జ్ఞాపికలను అందజేసి స్వీట్స్ అందజేశారు. తదనంతరం శ్రీ చైతన్య కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సాధారణ విద్యార్థులచే అసాధారణ ఫలితాలు సాధించడం ఒక్క శ్రీ చైతన్యకే సాధ్యం అని, ఇదే ఉత్సాహంతో మా కళాశాల విద్యార్థులు ఎంసెట్ నీట్ నందు ఉత్తమ ర్యాంకులు సాధించాలి అని అన్నారు. తదనంతరం ఉత్తమ ప్రతిభ కనపరిచిన ప్రథమ సంవత్సరం విద్యార్థులకు వరుసగా ఎంపీసీ విభాగంలో అయేషా 454/470, బైపీసీ విభాగంలో రుమాన 419/440, సీఇసీ విభాగంలో డి.అంజలి 462/500 మార్కులు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలతో పాటు స్వీట్స్ అందజేశారు. తదనంతరం కళాశాల ప్రిన్సిపల్ అంబోజు మల్లేష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడుకున్న విద్య ఎప్పటికీ సత్ఫలితాలు ఇస్తుంది అని మా శ్రీ చైతన్య విద్యార్థులు చాటి చెప్పడం అందుకు నిదర్శనం అని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్లు యంపల కొండల్ రెడ్డి, కొరటి కంటి శ్రీధర్ గౌడ్ తో పాటు అధ్యాపకులు పోతన్ రాము, స్టీఫెన్, మురళి, సదానందం, సంతోష్, శ్రావణి, శ్రీలత లతో పాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బీజేపీ వస్తే రిజర్వేషన్ తొలగింపు : చెన్నయ్య

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లను తొలగిస్తారని, రాజ్యాంగాన్ని మార్చివేస్తామని ఆ పార్టీ పెద్దలే చెబుతున్నారని రిజర్వేషన్లతో పాటు రాజ్యాంగాన్ని పరిరక్షించు కోవాలంటే కేంద్రంలో బీజేపీని గద్దె దించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మాల ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ జి.చెన్నయ్య పిలుపునిచ్చారు. సోమవారం నల్గొండ జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు లకుమాల మధుబాబు అధ్యక్షతన మాల మహానాడు, మాల ప్రజా సంఘాల జేఏసీ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాల ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ చెన్నయ్య మాట్లాడుతూ నల్గొండ పార్లమెంటు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని అత్యంత భారీ మెజారిటీతో గెలిపించాలని, నల్గొండ పార్లమెంట్ పరిధిలోని మాలలంతా ఆయనకే మద్దతు పలకాలని కోరారు. బీజేపీ పాలనలో దళిత, గిరిజన మైనార్టీలతో పాటు మహిళలకు రక్షణ లేకుండా పోయిందని వారిపై దాడులు నిత్యం జరుగుతున్నాయని, ఈ దేశ మెజారిటీ ప్రజలకు రక్షణతో పాటు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి దళితులకు మూడు ప్రత్యేక కార్పొరేషన్లతో పాటు అన్ని కులాల అభివృద్ధికి కార్పొరేషన్లను ఏర్పాటు చేశారని దళిత బహుజనులు మరింత అభివృద్ధిలోకి రావాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని చెన్నయ్య పేర్కొన్నారు. మళ్లీ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వస్తే రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. మాలలంతా సెక్యూలర్ పార్టీ అయిన కాంగ్రెస్కు మద్దతుగా నిలవాలని, ఇండియా కూటమి అధికారంలోకి వచ్చేలా మనమంతా పాటుపడాలని సూచించారు. సమావేశంలో మాల ప్రజా సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్‌లు బూర్గుల వెంకటేశ్వర్లు, గోపోజి రమేష్, మన్నె శ్రీదర్ రావు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు లకుమాల మధుబాబు, మళ్ళికంటి శ్రీనివాస్, వినయ్ కుమార్, రాజేష్ పాల్గొన్నారు.



# ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

### - భువనగిరి బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మలేష్

### - కొరటికల్‌లో అంగరంగ వైభవంగా బీరప్ప స్వామీ కామరాతీ దేవిలా కళ్యాణ మహోత్సవం

### - స్వామీ అమ్మ వార్ల అనుగ్రహంతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

### మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని భువనగిరి బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి క్యామ మలేష్ అన్నారు. సోమవారం మండలంలోని కొరటీకల్ గ్రామంలో కురుమ కులస్తుల ఆరాధ్య దైవం బీరప్ప స్వామీ కామరాతి దేవిల కళ్యాణ మహోత్సవానికి మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి అమ్మవార్ల అనుగ్రహంతో కొరటికల్ గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. గ్రామ ప్రజలందరికీ సుభిక్షంగా పాడిపంటలు పండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు, కురుమ యువ చైతన్య సమితి మునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్ మందుల సత్యం,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు యడవల్లి సురేష్ కుమార్, కురుమ సంఘం నాయకులు కనకాల శ్యామ్, నారి ఐలయ్య, కొరటికల్ గ్రామ శాఖ అధ్యక్షులు ఐతగోని శేఖర్ బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు ఐతగొని విజయ్ కుమార్,సోషల్ మీడియా కన్వీనర్‌లు బండారు వెంకన్న, ఏళ్లంకి శ్రీశైలం, బండారు శ్రీను,తెలంగాణ మలి దశ ఉద్యమకారుడు బేరి గురుపాదం, శిర్గమల్ల హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## గుడిబండ గ్రామంలో

# బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు

కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : గుడిబండ గ్రామంలో బీఆర్ఎస్ నుంచి 30కి పైగా కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు తూమాటి వరప్రసాద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానం పలికారు. మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి పిలుపు మేరకు మే నెల 2వ తేదీ నుంచి గ్రామ గ్రామాన కాంగ్రెస్ కార్యక్రమం కోసం సన్నాహక సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు పని చేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో కుక్కడపు బుచ్చిరామయ్య, పి వెంకటేశ్వర్లు, అప్పకొండలు, ఇస్సాక్, చుక్కా బ్రహ్మం, రాంబాబు, బాబు, వంగవీటి గురునాథం ఉన్నారు. పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, ఎండీ రఫీ, కె శ్రీనివాస్ రెడ్డి, ఇర్లా నర్సిరెడ్డి, తూమాటి నాగిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, ప్రసాద్ రెడ్డి, రాజారావు, సోమపంగు శ్రీను, హసన్ అలీ పాల్గొన్నారు.



# న్యాయవాదుల సమస్యలు నాకు తెలుసు

## నల్గొండ ఎంపి అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లకోటు వెనక ఉన్న కష్టాలు నాకు తెలుసని నల్లగొండ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నల్లగొండ జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంచర్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎంపీగా గెలిస్తే నా తొలి ఎంపీ ల్యాండ్స్ నుంచి నిధులు న్యాయవాదుల అభివృద్ధికే కేటాయిస్తానన్నారు. ప్రజలను చైతన్యవంతం చేయడంలో అడ్వకేట్ల పాత్ర చాలా కీలకమైనదనీ, అటువంటివారు నాకు మద్దతుగా నిలవడం చాలా సంతోషదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సిరిగిరి వెంకటరెడ్డి, జనరల్ సెక్రెటరీ గిరి లింగయ్య గౌడ్, సీనియర్ న్యాయవాదులు మునగాల నారాయణ, నేతి రఘుపతి, లొడంగి గోవర్ధన్, కె.జవహర్ లాల్, జి.జవహర్ లాల్, జి.వెంకటేశ్వర్లు, మామిడి బాలయ్య, మామిడి ప్రమీల, తిమ్మ ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించండి



మునుగోడు, మేజర్‌న్యూస్ : భువనగిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించండి అని బిజేపీ జిల్లా నాయకులు బొడ్డు నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని రామ కృష్ణాపురంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల నాయకులు ఏర్పుల నాగేష్, మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఎండి సాజిద్, మేకల మహేష్, గోలన్ కొండ శివ, యాట నరేష్, ఒట్టికోటి గణేష్, బొడ్డు మణిదీప్, మునుగోటి గణేష్. తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఓసీ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని మెహర్ నగర్ గ్రామానికి చెందిన పబ్బు భారతమ్మకి రూ .2,70,000ల ఎల్ఓసి చెక్కును సోమవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కోట సురేందర్, కళ్లెం సాయిలు, మాజీ వార్డు సభ్యులు కోట భాస్కర్, యాదవ సంఘం మాజీ అధ్యక్షుడు కుందారపు మల్లేష్ యాదవ్, మాజీ సర్పంచి ఆకుల శ్రీలత, పబ్బు రజిత, యంజల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



### బీరప్ప స్వామీ కామరాతి దేవిల అనుగ్రహంతో

# కొరటీకల్ గ్రామం సుభిక్షంగా ఉండాలి

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
- బీరప్ప స్వామీ కామరాతి దేవి కల్యాణ మహోత్సవంలో ప్రత్యేక పూజలు
- కోరటికల్‌లో అంగరంగ వైభవంగా బీరప్ప కామారతి కళ్యాణ మహోత్సవం



మునుగోడు, మేజర్‌న్యూస్ : బీరప్ప స్వామీ కామరాతి దేవిల అనుగ్రహంతో కొరటీకల్ గ్రామం సుభిక్షంగా ఉండాలి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కోరటికల్ గ్రామంలో కురుమ కులస్తుల ఆరాధ్య దైవం బీరప్ప స్వామీ కామరాతి దేవి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభోగంగా నిర్వహించారు. ఈ కల్యాణ మహోత్సవానికి మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు కళ్యాణ మహోత్సవానికి హాజరైన ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి డప్పు చప్పులతో, బ్యాండ్ మేళాతో స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ బీరప్ప స్వామీ కామరాతి దేవి అనుగ్రహంతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. గ్రామ ప్రజలందరికి పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ కుంభం శ్రీనివాస రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల సైదులు, గ్రామ శాఖ అద్యక్షులు దండు లింగస్వామీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాల వెంకటేశ్వర్లు, మందుల బీరప్ప, పెద్ద కురుమ మందుల సాయిలు, మందుల పాండు, బోయ లింగస్వామి పాల్గొన్నారు.

# విద్యాసాగర్ రావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## తాటికొండ సీతయ్య

తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : తెలంగాణ జల నిపుణుడు ఆర్.విద్యాసాగర్ రావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కేంద్ర జల సంఘంలో పనిచేసిన ఆయన నీటిపారుదల రంగంలో అపార అనుభవం గడించి తన అనుభవాన్నంతా రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం ఉపయోగించారని అన్నారు. కృష్ణా, గోదావరి నది జలలో తెలంగాణకు న్యాయబద్ధంగా దక్కాల్సిన వాటా నీటి కోసం విద్యాసాగర్ రావు ఎంతగానో శ్రమించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, తడకమల్ల రవికుమార్, నల్లబెల్లి వెంకటేష్, బొజ్జ సాయికిరణ్, పోడేటి లతీఫ్, పాషా, వెంకన్న, మద్దెల కిరణ్, గోపగాని వెంకన్న గౌడ్, తప్పెట్ల సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# స్పటిక లింగానికి పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. పాత గుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన. సోమవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 27,13,456.

# క్యామ మల్లేష్‌ను భారీ మెజార్‌తో గెలిపించుకోవాలి

## - మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని మునుగోడు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండల, మున్సిపాలిటీ పార్టీ కార్యాలయంలో సోమవారం పార్టీ ముఖ్య నాయకులు సమావేశము ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశం హాజరై నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు క్షేత్రస్థాయిలో గ్రామాలలో పర్యటించి గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ చేసినటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలని ప్రజలకు వివరించాలన్నారు. నేడు శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రైతులకు, మహిళలకు, యువకులకు, వృద్ధులకు ఉచిత కళ్ళబొల్లి హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తర్వాత చేతులెత్తేసిన వైనాన్ని ప్రజలకు వివరించి ప్రతి ఒక్క ఓటరుని చైతన్యపరిచి బిఆర్ఎస్ పార్టీకి అత్యధికంగా ఓట్లు వేయించి భువనగిరి ఎంపీ సీటు గెలిపించుకొని కెసిఆర్ కి కానుక ఇవ్వాలన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త అంకిత బావంతో పనిచేయాలన్నారు. కొంతమంది నాయకులు స్వార్థంతో స్వప్రయోజనాల కోసం పార్టీ మారిన కార్యకర్తలు అధైర్య పడొద్దు అన్నారు. నేటి కార్యకర్తలు భవిష్యత్తులో నాయకులు అవుతారని, ప్రజా ప్రతినిధులు అవుతారని అందరికీపార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్, మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి, కొత్త పర్వతాలు యాదవ్, మున్సిపాలిటీ, మండల ప్రధాన కార్యదర్శిలు, గుండెబోయిన వెంకటేష్ యాదవ్, ఢిల్లీ మాధవరెడ్డి, అల్మాస్పేట కృష్ణ, ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు కురుమ, యాట యోగానందం, మాజీ సర్పంచులు ఎలువర్తి యాదగిరి, మల్లేశం గౌడ్, సుర్కంటి రామిరెడ్డి, గంగాదేవి రమేష్ బాబు, శిగ మహేష్, దోర్నాలనరేష్, శివ, చేవగోని మహేష్ గౌడ్, ఆకాష్ రెడ్డి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.